1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

నీటి సంరక్షణ అందరి బాధ్యత : ఎంపీడీఓ

నవతెలంగాణ-మర్రిగూడ



నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని,దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో మున్నయ్య అన్నారు.త్రాగునీటి సమస్యలపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం మండలంలోని రాజపేట తండా, మర్రిగూడ గ్రామాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు వాటిల్లకుండా నీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు.

మోహన్‌బాబుకు డాక్టరేట్

నవతెలంగాణ-వేములపల్లి



వేములపల్లి మండలం, మొల్కపట్నం గ్రామానికి చెందిన వెంకటయ్య జానమ్మ దంపతుల కుమారుడు బొమ్మగాని మోహన్‌బాబుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తన 'నావెల్ హెటెరోసైక్లిక్ రింగ్ పెండెంట్ యొక్క సంశ్లేషణ, జీవసంబంధ అధ్యయనాలు' అనే థీసిస్‌కు ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) మంజూరు చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అద్భుత ప్రొఫెసర్ వై. జయ ప్రకాష్ రావు ఆయనను పర్యవేక్షించారు. అతను మూడు అంతర్జాతీయ పరిశోధన ప్రచురణలను రచించాడు యాంటీమైక్రోబయల్, యాంటీకాన్సర్ ప్రాజెక్టులపై పనిచేశాడు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ దందా

- రూ.33.97 లక్షల మేర ఇసుక నిల్వల స్వాధీనం
- ఇసుక అక్రమ దందా చేస్తే చర్యలు తప్పవు
- ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇసుక బుకింగ్ ఆన్‌లైన్ సైట్ బంద్ కావడంతో అక్రమార్కులకు వరంగా మారింది. యథేచ్ఛగా వాగులను తోడేస్తున్నారు.అనుమతి లేకుండా మూసీ, పాలేరు నుంచి ఇసుక తరలింపు జోరుగా సాగుతుంది. ఇంటి నిర్మాణాలకు,విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.గత వానాకాలంలో మూసీకి వరదలు రావడంతోతో సైట్‌లో ఐసుక బుకింగ్‌ను ఉన్నతాధికారులు నిలిపివేశారు. ఇదే అదునుగా భావించి ఇసుక వ్యాపారులకు అక్రమ దందాకు తెరలేపారు. ఇసుక రీచ్‌ల వద్ద బోటింగ్ విషయంలో ధరలుపెంచాలని కూలీలు బందు చేయడంతో సైట్‌ను అధికారులు నిలిపి వేశారు.ఇదే అదునుగా భావించి ఇసుక అక్రమదందాకు పగ్గాలు లేకుండా పోయింది. ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని జరిమానా విధిస్తున్నా.. అక్రమార్కుల్లో మార్పురావడం లేదు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు.. అక్రమ రవాణాను నియంత్రించాలని ఎస్పీలు, కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు.

నల్లగొండలో 23 ఇసుక రీచ్‌లు..

జిల్లావ్యాప్తంగా 23 ఇసుక రీచుల్లో 3,341 ట్రాక్టర్లు 'మన ఇసుక మన వాహనం' కింద చలానా కట్టి బుకింగ్ చేసుకున్న వినియోగదారుల ఇంటికి వెళ్లి వారికి అందించాల్సి ఉంటుంది. ఇందులో 16 ఇసు రీచుల్లో



మొత్తం లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించాల్సి ఉంది. పాలెం, రామడుగు, గొట్టిముక్కల, కొరటికులే, ఉడతాపల్లి, అనాజ్పూర్, ఎస్.లింగోటం, మనిమద్ది, నర్సింగ్‌భట్ల, గురజాల, పర్వతగిరి, మునుగోడు, కనగల్, తుడిమిడి, పులిమామిడి, బోయిన్‌పల్లి, బుదం బరపల్లిలలో ఇసుకకు సంబంధించిన రవాణా ప్రక్రియ జరుగుతుంది. నిల్వలు లేకపోవడంతో చింతగూడెం,అమనగల్, బొమ్మకల్, రావులపెంట, తక్కెళ్లపహాడ్, రెగట్టే, కెమేపల్లి ప్రాంతాల్లో నిలిపివేశారు.

యథేచ్ఛగా ఇసుక దందా..

నల్గొండ జిల్లాలో అక్రమార్కులు అధికారుల కళ్లుగప్పిఅర్ధరాత్రి, తెల్లవారుజాము వేళల్లో ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ ప్రభుత్వాదాయానికి గండికొడుతున్నారు.రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. టిప్పర్ల ద్వారా ఓవర్ లోడ్ ఇసుకను తరలించి టన్నుకు ఇంత అని ధరను నిర్ణయించి బ్లాక్‌లో అమ్ముతున్నారు. అక్రమరవాణాను అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోక పోవడంతో వంగమర్తి నుంచి అధికలోడుతో రవాణా చేసుకుని డాక్టర్ ఇసుకకు 5000 టన్నుకు రూ.1500 చొప్పున అమ్మకాలు చేస్తున్నారు. మూసీనది వంగమర్తి నుంచి అధిక లోడ్‌తో రవాణా చేసుకుని మిర్యాలగూడ పరిధిలో ప్రస్తుతం యాదాద్రిథర్మల్ పవర్‌ప్లాంట్, రైల్వే లైన్‌విస్తరణ, బిల్డింగ్‌ల నిర్మాణం తదితర ప్రభుత్వ పనులు సాగుతున్నాయి.ఈ పనులకు శాలిగౌరారం మండలంలోని వంగమర్తి నుంచి అనుమతి లేకుండా కల్వలపాలెం పాలేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పరివాహక ప్రాంతంలోని రావులపెంట, తక్కెళ్లపాడు, పాలేరు వాగుకు సంబంధించి మాడ్గులపల్లి మండలంలోని కల్వలపాలెంలో ఇసుక రీచ్‌లు ఉన్నాయి.

రూ.33.97 లక్షల మేర ఇసుక నిల్వల స్వాధీనం

గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు మొత్తం 254 కేసులు నమోదు చేశారు. రూ.33.97 లక్షల మేర ఇసుకు నిల్వలను స్వాధీనం చేసుకుని అక్రమార్కులకు జరిమానాలు విధించారు.

ఇసుక అక్రమ దందా చేస్తే చర్యలు తప్పవు

ఎస్పీ శరత్ చంద్రపవార్

జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన అక్రమ డంపింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవు.ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉ పేక్షించేది లేదు.ఇసుక, రవాణా,అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తాం. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 13కేంద్రాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఇసుక రవాణా చేయొద్దు.ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 గాని సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి.

కేటీఆర్ రాజీనామా చేయాలి

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కేటీఆర్ దమ్ము ధైర్యం ఉంటే కొడంగల్‌లో రాజీనామా చేసి గెలవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్ మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూసి ఓర్వలేకనే సోషల్ మీడియా వాళ్ల పెట్టుబడి ఛానల్‌ల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమనడం సిగ్గుచేటని అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌లకు నిజంగా దమ్ము ధైర్యం ఉంటే కొడంగల్‌లో రాజీనామా చేసి కేకే మహేందర్ రెడ్డిపై గెలవాలని సవాల్ విసిరారు. పది సంవత్సరాల మీ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపదను దోచుకున్నారే తప్ప ఎన్నికల ముందు మీరు రాష్ట్ర పేద ప్రజలకు ఇచ్చిన హామీని ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని అన్నారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం, కొత్త రేషన్ల కార్డులు, రూ.500 గ్యాస్ కనెక్షన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు భరోసా వంటివి ప్రజలకు అందజేయడం జరిగింది అన్నారు. వీలైనంత త్వరలో ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రేపు 2028 సంవత్సరంలో తిరిగి మళ్లీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎమ్మే సిరాజ్ ఖాన్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పసునూరి యుగంధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, కైసర్ ఖాన్ మాజీ ఎంపీటీసీలు ఇస్లావత్ శంకర్ నాయక్, జగన్ నాయక్, మాజీ సర్పంచ్ రాకేష్ నాయక్ ,మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏకల సురేష్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి



- వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి చెప్పారు. నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం గురువారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పాఠశాల సమయాలలో ప్రచారం చేయడం నిషిద్ధమని, అనుమతుల కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో అనుమతులు తీసుకోవచ్చని తెలిపారు. మొత్తం నియోజక వర్గానికి సంబంధించిన అనుమతులను నల్గొండ ఆర్ ఓ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాలలో తీసుకోవచ్చని తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు వెంటనే సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫోటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరూ జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలను ఆమె అభ్యర్థులకు తెలియజేస్తూ 25797 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఆర్జాల భావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్‌తో పాటు ,ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే కాన్వాసింగ్ వెహికల్స్ కు సైతం ముందే అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ఏజెంట్లను నియామకంలో ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలని అన్నారు. అభ్యర్థుల వద్ద ఎలాంటి లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్ల కు అనుమతి ఉంటుందని ,కౌంటింగ్ సందర్భంగా మూడంచల భద్రత ఉంటుందని, సీసీటీవీ కెమెరాల నిఘాలో భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రజాప్రతినిధ్య చట్టం 127 ప్రకారం ప్రచురించే కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు ,అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులపై వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తూ.చా తప్పకుండా పాటించాలని, లేనట్లయితే ఎన్నికల నియమావళిని ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్ ను ఒక టేబుల్ కు నియమించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి



నవతెలంగాణ-వేములపల్లి

ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ అధ్యక్షతన మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆవిర్భావం నుండి నేటి వరకు విద్యా రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రానున్న కాలంలో విద్యార్థులు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్య రంగ సమస్యలపై చేపట్టే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శిగా తిరిగి పుట్ట సంపత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోనివిద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, డివైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగానీ సైదులు పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చండూరు



స్థానిక మున్సిపాలిటీలోని సన్‌షైన్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులుగా వారి యొక్క ప్రతిభా పాటవాలను అబ్బురపరిచే విధంగా కనబరిచారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాజకీయ నాయకుల వేషధారణలతో, ఉపన్యాసాలతో అలరించారు. విద్యార్థులు ఎంఈఓ, డీఈఓ, కలెక్టర్, ఎస్పీ తదితర వేషధారణలతో పాఠశాలలో ప్రతి తరగతిని పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేశారు.ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ ఎటువంటి కార్యక్రమాలతో విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క అధికారుల యొక్క ప్రజాప్రతినిధుల యొక్క బాధ్యతలు తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్‌పాషా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై నేటి వరకే అభ్యంతరాల స్వీకరణ



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎంపీటీసీ, జెడ్పీటీసీ-2025 ఎన్నికలు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల జాబితా ఈ నెల 11న పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ 14వరకు తీసుకోబడుననీ, స్వీకరించిన అభ్యంతరాలు, సలహా సూచనలు పరిష్కరించబడుతాయని ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. మండల స్థాయి జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మిర్యాలగూడ సమావేశంలో జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలున్నాయన్నారు. 27,488 మంది పురుషులు, 28,467 మంది స్త్రీలు, 7 ఇతరులు మొత్తం 55,962 మంది ఓటర్లు నమోదు అయ్యారన్నారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 99 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఒక పోలింగ్ కేంద్రంలో 750 ఓట్ల వరకు ఏర్పాటు చేస్వామిని ఇందులో భాగంగా వెంకటాద్రిపాలెం-1లో 2, వెంకటాద్రిపాలెం- 2లో 3, తుంగపహడు 3, కొత్తగూడెం 2, హట్య తండా 1, బాదలాపురం 1, జేత్యతాండ 1 చొప్పున ఏర్పాటుచేసి ఏడు పోలింగ్ కేంద్రాలు అదే గ్రామంలోని ఇతర పోలింగ్ కేంద్రాలలో కలిపామన్నారు. జంకుతాండ యందు ఓటర్ల సంఖ్య పెరిగినందుకు రెండు పోలింగ్ కేంద్రములు అదనంగా ఏర్పాటు చేశామన్నారు. 400 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 8,401 నుండి 500 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 18, 501 నుండి 750 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 73, మొత్తం 99 ఏర్పాటు చేశామన్నారు. 2025 ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రములపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఇంతవరకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బసవయ్యగౌడ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.రవినాయక్, ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వస్కుల మట్టయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం. సైదయ్య యాదవ్‌లు పాల్గొన్నారు.

చండూరు జాతర సన్నాహక సమావేశం

- వచ్చేనెల 4 నుంచి చండూరు జాతర

నవతెలంగాణ-చండూరు

మార్చి 4 నుంచి జరగనున్న మార్కండేశ్వర స్వామి జాతరకు సంబంధించి సన్నహాక సమావేశాన్ని గురువారం స్థానిక మార్కండేశ్వర ఆలయంలో నిర్వహించారు. సమావేశంలో పట్టణ పద్మశాలి సంఘం, ఉభయ దేవాలయాల ట్రస్ట్ కమిటీ, దేవాలయ కమిటీ, చేనేత సహకార సంఘం, చేనేత కార్మిక సంఘం, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, మార్కండేయ యువజన సంఘం, చేనేత పరిరక్షణ సేవా సమితి తదితర సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు , కులబాంధవులు పెద్దఎత్తున పాల్గొని తమ తమ సలహాలు సూచనలు ఇచ్చారు. దేవాలయ చైర్మెన్ రావిరాల నగేష్ మాట్లాడుతూ నిర్వహణలో తమ వంతు వివిధ బాధ్యతలు స్వీకరించడానికి ముందుకు వచ్చిన పలుసంఘాల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పులిపాటి ప్రసన్న, గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, రావిరాల నగేష్, కోమటి సత్యనారాయణ, గంజి శ్రీనివాసులు, జూలూరు ఆంజనేయులు, గంజి యాదగిరి, చెరిపెల్లి అంజయ్య, ఏలే సుధాకర్, పులిపాటి గోపయ్య, చిట్టిప్రోలు వెంకటేశం, చెరుపెల్లి కృష్ణయ్య, చిలుకూరి (రాధిక) శ్రీనివాసులు రాపోలు లక్ష్మయ్య, జూలూరు వెంకటేశం, సంగెపు మల్లేశం, రాపోలు ప్రభాకర్, చెరిపెల్లి కృష్ణ, చెరిపెల్లి నరేష్, ఏలె శ్రీనివాసులు, సంఘపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, గంజి గంగాధర్, అశోక్, భిక్షం, మణి కుమార్, రవి కిషోర్, రాము పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నేటి యువత ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృథాగా ఉండకుండా వారికి తోచిన ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఎస్వీఆర్ ఫుడ్ కోర్ట్ వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. నేటి యువత ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవడం ద్వారా వారికి వారి కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పీఏపీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పసునూరి యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, రమావత్ జగన్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏ కుల సురేష్, కైసర్ ఖాన్, నజీర్ మౌలానా నిర్వాహకులు బొడ్డుపల్లి వెంకన్న, ఇంద్రమ్మ, రాజు, మౌనిక, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌పై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశరాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఖమ్మం జిల్లా బోనకల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బుదాల మనోజ్ పై చింతకాని పోలీస్ స్టేషన్లో దాడికి పాల్పడిన అగ్రకుల పెత్తందారుడు ఇమ్మినేని రమేష్‌పై ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటు హత్యానేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురములు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు రక్షణ ఉండే పోలీస్ స్టేషన్‌లోనే పోలీసులు చూస్తుండగానే దళిత ఆర్మీ జవాన్‌పై దాడిచేసి కులం పేరుతో దూషించిన గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ సరిహద్దుల్లో పని చేసిన వ్యక్తిని కులంపేరుతో దూషించడం, పోలీసు స్టేషన్‌తోనే దౌర్జన్యం చేయడాన్ని పోలీసులు ఏ మాత్రం ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవలన్నారు. ఇప్పటికే కేసులో ఉన్నటువంటి ఉమ్మినేని రమేష్ అనే వ్యక్తి గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన మరో దళిత యువకులైనటువంటి దారెల్లి వంశీ, ముత్తారపు నవీన్, నారపోగు హరీష్, ఆదూరి గోపిలను నాకు మద్దతుగా వీడియోలో చెప్పకపోతే చంపుతాం అని రమేష్ బెది రిస్తున్నాడని చెప్పారు. ఉమ్మినేని రమేష్‌ని అరెస్టు చేయకపోతే ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. అరాచకవాది రమేష్ నుండి దళిత యువకులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

కారు, బైకు ఢీకొని ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



కారు, బైకు ఢీకొని ఇద్దరికీ గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్‌కాలనీకి చెందిన జటావత్ శీను నాయక్ తన మనవరాలు నేనావత్ సింధుతో కలిసి ద్విచక్ర వాహనంపై పైలాన్ కాలనీ నుండి హిల్ కాలనీకి వస్తుండగా డౌన్ పార్క్ ముత్యాలమ్మ దేవాలయం వద్ద హిల్ కాలనీ నుండి పైలాన్ వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో బైక్ పైన వెళ్తున్న తాత, మనవరాలికి తీవ్రంగా గాయాలైనాయి. అటుగా వెళుతున్న డెలివరీ బాయ్ పోలీస్ వారికి సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించారు. సాగర్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు తరలించారు. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న వ్యక్తి స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులపై మూల మలుపుల వద్ద దట్టంగా పెరిగిన కంపచెట్లు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లుగా చెబుతున్నారు.

బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. అప్రమత్తం

నవతెలంగాణ-చండూరు

బర్డ్ ఫ్లూ ఆంధ్రాలో పెరుగుతున్న తరుణంలో పలు పౌల్ట్రీల్లోని యజమానులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యశాల సంచాలకులు మల్లేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలంలో కోళ్లు మృత్యువాత పడినట్లు అయితే దూర ప్రాంతాలకు వెళ్లి లోతుగా గోతులు తీసి అందులో పడవేయాలన్నారు. కోళ్లు మృత్యువాత పడినట్లు అయితే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధులు సోకుతున్న తరుణంలో మాంసం తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆంధ్రాలోని డెల్టా ప్రాంతంలో పలు పౌల్ట్రీల్లోని లక్షలాది కోళ్ళు మృత్యువాత పడడం, అనంతరం ల్యాబ్ టెస్టుల్లో కోళ్ళకు బర్డ్ ఫ్లూ పాజిటివ్, 'ఏవీఎన్ ఇన్ఫ్లూయే' వైరస్ సోకినట్టు నిర్ధారణ అవడంతో అప్ర మత్తమైన తెలంగాణ ప్రభుత్వం..తెలుగు రాష్ట్రాల సరిహద్దులను కట్టుదిట్టం చేసింది అన్నారు. తగిన సూచనలు సలహాలు పాటించాలన్నారు.

సరోజినీ నాయుడు జయంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశ స్వాతంత్ర పోరాటంలో జైలుకెళ్ళి, ఉప్పు సత్యాగ్రహం సహాయ నిరాకరణ ఉద్యమాల్లో బ్రిటిష్ వ్యతిరేకంగా పోరాడిన సాహసికభారత గాన కోకిల సరోజినీ నాయుడు స్ఫూర్తిని విద్యార్థులు కొనసాగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి కోరారు. గురువారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో నేడు ఒకల వాడలో సరోజినీ నాయుడు జయంతిని ఇంగ్లీష్ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 ఏళ్లకే ఆంగ్ల భాషలో కవిత్వం రాసిన సరోజినీ నాయుడు విధికే సవాలు విసురుతూ ఛాలెంజ్ టు ఫేట్ రాయడం ద్వారా కర్మ అదృష్టం దురదృష్టాల మీద ఆధారపడకుండా స్వయంకృషితో పైకి ఎదగారని కొనియాడారు. తన జీవితాన్ని పోరాటం, సాహిత్యం ద్వారా చైతన్య చేశరన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయులు ప్రభాకర్ కస్తూరి జియావుద్దీన్ చంద్రయ్య సైదులు, బాలు నివాళులర్పించారు. ఆంగ్ల దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు వివిధ సాంస్కృతిక భాష సంబంధిత అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

హరీష్‌రావును కలిసిన మాజీ కౌన్సిలర్

నవతెలంగాణ-చండూర్



మాజీ ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.

సమాజం మార్పునకు యువత నడుం బిగించాలి

నవతెలంగాణ-మునుగోడు



సమాజం మార్పునకు యువత నడుం బిగించి ,డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యాల కు యువత దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మిర్యాల భరత్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో డీవైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన సే నో టు డ్రగ్స్-2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలలో ధనవంతుల వద్దన ఉండేటటువంటి గంజాయి డ్రగ్స్ ఇప్పుడు పల్లెలను సైతం చుట్టుముట్టి పేద,మధ్యతరగతి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో విద్యార్థులలో, యువతలో మార్పు తీసుకురావాలని గంజాయి, డ్రగ్స్ మీద అవగాహన కార్యక్రమాలు పోలీసు శాఖ వారితో కలిసి సంయుక్తంగా నిర్వహించామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు బొడ్డుపల్లి నరేష్, గణేష్, ఎండి.సిద్ధిక్, నారబోయిన స్వామి పాల్గొన్నారు.

విద్యతో పాటూ పర్యావరణ పరిరక్షణ ముఖ్యమే



నవతెలంగాణ-చిలుకూరు

విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమేనని హైదరాబాదుకు చెందిన హరిత ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కె.పనిరాజ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని మీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మిట్స్ కళాశాల బృందంతో కలిసి కళాశాల ఆవరణలో 250 మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు 250 బ్యాగులు 250 టీ షర్టు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టీయుయూ ఫార్మర్ రిజిస్టర్ డాక్టర్ ఎం.మంజూర్ హుస్సేన్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ మధిర గౌతమ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ బి రాము, ఏవో బి శ్రీనివాస్, లైబ్రరీ ఇన్చార్జి రామారావు పాల్గొన్నారు.


రైతు భరోసాకు ఇబ్బందులు తొలగించండి

నవతెలంగాణ-మఠంపల్లి



రైతుబంధు డబ్బులు అకౌంట్లో పడే విషయంలో ఇబ్బందులు తొలగించాలని గురువారం మండల కేంద్రంలోని అగ్రికల్చర్ ఆఫీస్ ఎదుట పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదలవారీగా డబ్బులు అకౌంట్లో వేస్తున్నామని చెప్తున్నారని అనేక మంది రైతుల అకౌంట్లలో నేటికీ డబ్బులు జమ కాలేదన్నారు.ఆఫీస్ కి వచ్చి అడిగితే సర్వర్ పనిచేయట్లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని వాపోయారు. అధికారులు మాత్రం ఉదయం నుండి ఫీల్డ్ సర్వేకు వెళ్తున్నామని చెప్తున్నారు. వాస్తవంగా నెట్వర్క్ పనిచేయడం లేదని రైతులు అర్థం చేసుకోవాలని కోరారు.

చివరికి మిగిలేది.. కన్నీళ్లేనా..?






- నీరందక ఎండిపోతున్న వరిచేలు
- నీటి కోసం బోర్లు వేయిస్తున్న రైతులు
- ఎండిన పొలాల్లో పశువులను మేపుకునే పరిస్థితి
- ఎండిన పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-నూతనకల్

అంగడిలో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు.. అతి సమీప దూరంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు ఉన్నా అధికారుల ప్రజాపతినిధుల నిర్లక్ష్యంతో కాలువలలో భారీ స్థాయిలో నీటి సామర్థ్యాన్ని పెంచి నీటిని విడుదల చేయకపోవడంతో చివరి గ్రామం వరకు నీరు అందక వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గత నాలుగు నెలల క్రితం భారీగా కురిసిన వర్షాలకు చెరువులు కుంటలు నిండాయి కానీ బోరు బావులు వందలాది ఫీట్లలోతు నుండి జలాలను బయటికి పంపడంతో చెరువులు కుంటలు ఎండిపోయి బావుల నీళ్లు అడుగంటాయి. దీంతో గత ప్రభుత్వం మాదిరిగానే ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో ఈ సీజన్లో చెరువులు కుంటలు నింపుతారని ఆశతో రైతులు వేలాది ఎకరాల వరిని సాగు చేశారు. కానీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో నీరు చెరువులోకి చేరకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయి, బావులు ఎండిపోతున్నాయి బోర్లు గుట్కాలేసుకుంటూ తక్కువ స్థాయిలో పోస్తుండడంతో సాగుచేసిన పొలం విస్తీర్ణంలో సగభాగం ఎండిపోయి బీటలు పారుతున్నాయి.

మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీలలో 12,087 ఎకరాల వరిని సాగు చేశారు. అందులో 1575 ఎకరాలు సన్న ధాన్యం సాగు చేయగా, 10, 512 ఎకరాలు దొడ్డు రకం వడ్లను సాగు చేశారు. ముందుగా వరినాటు పెట్టిన పొలాలు పొట్ట దశకు వచ్చే సమయంలో ఎండిపోవడంతో రైతులు



ఎండిపోయిన కాల్వ.



ఆగీఆగీ పోస్తున్న బోరు..



బోరు వేయించుకుంటున్న రైతులు..

తీవ్రంగా నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నీటి కోసం బోర్లేస్తూ నష్టపోతున్న రైతులు

భూగర్భ జలాలు భారీగా అడుగంటడంతో వేరే గత్యంతరం లేని పరిస్థితుల్లో స్థాయికి మించి అప్పులు తెచ్చి బోర్లు వేస్తూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మండల పరిధిలోని చిప్పకుంట్లలో ఇద్దరు రైతులు పక్కపక్కనే బోర్లు వేస్తున్న దృశ్యం కనిపిస్తుంది ఇదే మాదిరిగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నీటి కోసం రైతులు కష్టాల పాలవుతున్నారు. ఆరుకాలం కష్టపడి సాగు చేసి పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టి పొట్టదశకు వచ్చేసరికి పొలం ఎండిపోవడంతో పశువులను రైతులు మేపుతున్నారు.

గోదావరి జలాలను అందించి పంటలను కాపాడాలి: కూసు నవీన్ రైతు

గోదావరి జలాలను అందించి చెరువుల కుంటలను నింపి ఎండుతున్న పొలాలను కాపాడాలని అన్నారు. తాను 6 ఎకరాల వరి సాగు చేశానని అందులో 3 ఎకరాలు ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎండిన పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి



ఎండిన పొలాలకు రైతులకు వెంటనే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పరిపాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్, తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిరంతరం సాగు నీటిని అందిస్తూ నియోజకవర్గం సస్యశ్యామలంగా మార్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి రైతులకు సాగునీటిని అందించాలని కోరారు.

-తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు

సంతోష్‌బాబు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



నవతెలంగాణ-సూర్యాపేట

మహావీరచక్ర గ్రహీత సంతోష్ బాబు ప్రాణత్యాగం యువతకు స్ఫూర్తి కావాలని ఆయన సతీమణి బిక్కు మల్ల సంతోషి అన్నారు. మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు 42వ జయంతి సందర్భంగా వాసవి క్లబ్, వాసవి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపును ఆమె ప్రారంభించారు.అనంతరం ఆమె పేదలకు అన్నప్రసాదం నిర్వహించి మాట్లాడారు. కల్నల్ సంతోష్ బాబు స్ఫూర్తిని, ఆయన ఆశయాలను నెరవేర్చటానికి ముందుంటామని వాసవి క్లబ్స్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆయన ఆశయాలను మీరందరూ ఎప్పుడు ఇలాగే గుర్తుంచుకొని ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. అదేవిధంగా మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కల్నల్ సంతోష్ బాబు వీరమరణం పొంది ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా రక్తదాన శిబిరంలో యువత ఎక్కువగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వారి ఆశయ సాధనలో యువత ఆలోచన స్ఫూర్తిని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ రీజియన్ సెక్రెటరీ యామా సంతోష్, యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ,వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సింగిరి కొండ రవీందర్, పబ్బతి వేణుమాధవ్,బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి ప్రవీణ్ కుమార్, గుమ్మడ వెళ్లి శ్యాంసుందర్, మిర్యాల సుధాకర్, మైలవరపు సతీష్, చల్లా లక్ష్మయ్య తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, పీవీ లక్ష్మీనారాయణ, శ్రీరంగం రాము, రతన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా సైదులు

నవతెలంగాణ-మద్దిరాల



మండలంలోని గుట్టకాడి తండా కాంగ్రెస్ గ్రామ శాక అధ్యక్షుడిగా బాణోతు సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఉపాధ్యక్షులుగా నేనావత్ రాజునాయక్ ప్రధాన కార్యదర్శిగా తేజావత్ గణేష్‌ను నియమించినట్లు తెలిపారు. గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు భాస్కర్,సోమన్న సిద్దు, వివిధ గ్రామాల గ్రామ శాక అధ్యక్షులు శ్యాం,మల్లయ్య, మండల యూత్ ప్రసిడెంట్ కూజ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణ పరిధిలోని పనిగిరి రామస్వామి గట్టుమీద ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని గురువారం తెల్లవారుజామున వైభవంగా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ సాంప్రదాయం ప్రకారం మొదట విశ్వక్సేన ఆరాధన తదుపరి వాసుదేవ పుణ్యాహవాచనం చేశారు రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను చేశారు దైవ దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, మురళీ కష్ణమాచార్యులు మోహనా కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

పులి సర్వోత్తమరెడ్డి గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గం ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్నికలలో అనుసరించాల్సిన విధి విధానాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి ఆర్ రుక్మారావు చల్లా శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 తేదీన ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ అనేక మంది విప్లవకారుల మీద ప్రజా ఉద్యమ నాయకుల మీద అక్రమ కేసులు జైలునిర్బంధాలను మరో ఎమర్జెన్సీని విధించే విధంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్కటి వాగ్దానం ఇంతవరకు అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 తేదీన ఛలో హైదరాబాద్ ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, సోమన్న, ధర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

నవతెలంగాణ-కోదాడ టౌన్

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని సిస్టర్ ఆఫ్ సెయింట్ ఆన్స్ గుంటూరు ప్రావైన్షియల్ శౌరిలమ్మ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి పదవి విరమణ పొందిన ఏరువా స్లివా సిస్టర్ గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆన్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయురాలిగా విద్య అంతంత మాత్రం గానే ఉన్న ఆరోజుల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు విద్యా పురోగతికి సిస్టర్ ఏరువా స్లివా ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా సమాజానికి అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. అనంతరం శాలువా పూల బొకేలతో సిస్టర్ స్లివా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, సిస్టర్ స్లీవ్ ఆ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-కోదాడ టౌన్

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన పోలంపల్లి వీరయ్య అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి కిందపడి మరణించాడు. ఆయనను పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్కు తీసుకొని రాగా కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ పరామర్శించి మాట్లాడారు. చనిపోయిన గీత కార్మికుడికి రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో ఎక్స్‌గ్రేసియా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట కౌండిన్య గౌడ సంఘం జిల్లా కార్యదర్శి ఉయ్యాల వీరయ్య గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వేలాద్రి సొసైటీ అధ్యక్షుడు కాసాని రామయ్య స్థానిక గౌడ సంఘాల ప్రతినిధులు జేరిపోతుల నాగేశ్వరరావు ఉయ్యాల కాశయ్య కాసాని వెంకటేశు అలవాల రామయ్య ఉయ్యాల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-తిరుమలగిరి

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని తిరుమలగిరి మండలం తహసీల్దార్ హరిప్రసాద్ అన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టుటల్లో భాగంగా గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామ సమీపంలోని బిక్కేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా నిలుపుదల చేయుటకుగాను కందకము తీయించడం జరిగింది. ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేయుటకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తహశీల్దార్ బి.హరి ప్రసాద్‌తో ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్.ఐలయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎస్ఐ నికోలస్, డిప్యూటీ తహసిల్దార్ జాన్ మహమ్మద్, మరియు సర్వేయర్, ఆర్ఐ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొబ్బరి చిప్పల సేకరణ వేలం

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి మహా క్షేత్రంలో కొబ్బరి చిప్పల సేకరణకు నేడు వేలంపాట నిర్వహిస్తున్నట్లు అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావ్, చెన్నూరు విజయకుమార్, కార్యనిర్వాహక అధికారి సిరికొండ నవీన్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటే మార్చ్ 2025 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు దేవా ఆలయంలో కొబ్బరి చిప్పల సేకరణ చేసుకునేందుకుగాను ఈవేళ నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేలంలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయల డిడి తీసుకొని వేలంలో పాల్గొనాలని సూచించారు. అధిక మొత్తంలో వేలం పాడిన వారికి పాట దక్కుతుందని తెలిపారు.

చిలుకూరు ఎంపీడీవోగా హరిసింగ్

నవతెలంగాణ-చిలుకూరు



చిలుకూరు మండలం ఎంపీడీవోగా హరిసింగ్ పదవి బాధ్యతలు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఎంపీడీవో గిరిబాబు అనారోగ్యంతో సెలవులో ఉండడం వలన ఈ స్థానంలో నేరేడుచర్ల ఎంపిఈఓగా పనిచేస్తుండడంతో బదిలీగా చిలుకూరుకి రావడం జరిగిందని తెలిపారు మండలంలో ప్రభుత్వం అందించే ప్రతి పథకాలను ప్రజలకు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-సూర్యాపేట

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్‌లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ స్వాగతిస్తుందని జిల్లా కో కన్వీనర్ వీరబోయిన రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని కోరారు. మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. బీసీలకు విద్యా ,ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరారు. సర్వే అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు ,ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం జిల్లా ప్రజల ముందు ఉంచాలని పేర్కొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు లను పట్టుబడి చేసి డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసిన సంఘటన నేరేడుచర్ల మండల కేంద్రములో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దాచారం గ్రామ శివారులో గల మూసి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్ లను పట్టుబడి చేసి అట్టి ట్రాక్టర్ డ్రైవరు మరియు ఓనర్ లపై కేసు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



- స్వామివారి కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు తీసుకొచ్చిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా బుధవారం రాత్రి ప్రారంభయింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ప్రాణాయామం నిర్వహించి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు అనంతరం వీధుల్లో ఊరేగింపు చేశారు ప్రత్యేక పల్లకిపై అమ్మవాళ్లను ఊరేగింపు సాంప్రదాయం ప్రకారం ఆలయ సింహద్వారం వద్ద మహిళలతో దీపారాధనతో ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించి ముహూర్తం నిర్ణయించారు అనంతలస్వామి అమ్మవార్లను పక్షాన అర్చకులు వేరువేరుగా నిలిచి వివాహ నిశ్చయ తాంబూలం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సామ అభిషేక్ రెడ్డి పట్టు వస్త్రాలను కళ్యాణ వేదికపై తలపై పెట్టుకుని ఊరేగింపులో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండ్ల సురేందర్ రెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి, బీరవోలు విక్రమ్ రెడ్డి, సుంకరి జనార్ధన్, వేల్పుల రమేష్, బైరపైన మహారాజు, సైదులు, రామలింగ, శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కోరిపిడత ఐలయ్య దాసరి సోమయ్య, ఈవో శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మూర్తి, ఆలయ ధర్మకర్తలు అనిల్, కృష్ణమూర్తి, ప్రవీణ్, రేఖ, వెంకన్న, వెంకటరెడ్డి కుమార్, అర్చకులు అరవపల్లి రాంబాబు, చార్యులు పవన్, ఆచార్యులు ఆనందచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

నవతెలంగాణ-తిరుమలగిరి



సమాజసేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అని తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి లయన్ డాక్టర్ కోట చలం వివాహ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వారి పెళ్లి రోజు సందర్భంగా ఫణిగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ లను బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉంటుందని, గ్రామీణులు ఈ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేవలు చేయడానికి క్లబ్ సభ్యులే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సోమేష్, కోశాధికారి డా. రమేష్,గిరి గౌడ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధం



నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణలో జనసేన రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని, ఆ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. నేరేడుచర్ల లోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా రానున్న రోజుల్లో తెలంగాణ కి వచ్చి ఎన్నికలకు దిశానిర్దేశం చేస్తారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీకి గుర్తింపు పొందిన సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకరగౌడ్ ఆదేశాల మేరకు,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ సతీష్ రెడ్డి సూచనల తో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొంటామని తెలిపారు. జనసేన పార్టీ దశాబ్ద కాలనికి పైగా ఎంతో కష్టపడ్డా ప్రజల కి చేరువ .అయ్యారని జనసేన పార్టీ కి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాసు గుర్తు ను శాశ్వతంగా కేటాయించడం పట్ల జనసేన నాయకులు, కార్యకర్తలు,వీరమహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు హుజూర్నగర్ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రామగిరి శివ సాయి ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ గోవర్ధన్ కొమ్ము శీను కీసరి నరేష్ పెల్లుట్ల రమేష్ హరీష్ నాయక్ రాము సాయి వెంకటేష్ చందు అంజి యశ్వంత్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి ఆర్థికసాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా హుజూర్‌నగర్‌కు చెందిన ముత్తూట్ ఫైనాన్ వారి ఎం జార్జి ఫౌండేషన్ ద్వారా రూ.30 వేలు ఆర్థిక సహాయం బ్రాంచ్ మేనేజర్ పి. నరేష్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఆరోగ్యంతో బాధపడుతున్న వారికి ముత్తూట్ ఫైనాన్స్ వారి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎపిఎస్ మాజీ చైర్మన్ కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మౌలాలి, మాలోతు శంకరం, వడ్లానపు సత్యనారాయణ, వెంకన్న, లక్ష్మీనారాయణ, ఫరీద్, చక్కర రామిరెడ్డి, ఉల్లెందుల అంకమ్మ పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

ప్రభుత్వ భూములను లాక్కోవద్దు



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలో ఉన్న నిరుపేదల భూములను, బడేబాబులు, పలు సంస్థల యజమాన్యులు నిరుపేదల పొట్టగొడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు విమర్శించారు.ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సంసారం యాదగిరి అధ్యక్షతన గురువారం నిర్వహించారు.అనంతరం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.మండలకేంద్రంలో సర్వేనెంబర్ 50 గల ప్రభుత్వభూమిని కంపెనీ యాజమాన్యం ఆక్రమించుకుంటున్నదని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.అధికారుల అండతో మండలకేంద్రంలో ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వభూములను పలు కంపెనీల యజమానులు ఆక్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆ సర్వే నెంబర్లు పట్టా సర్టిఫికెట్లు ఉన్న రైతులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, నాయకులు సంసారం యాదగిరి, భిక్షపతి,మల్లేష్, నర్సింహ, సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

వననర్సరీలో పనిచేస్తూ ఉపాధి కూలీ మృతి

నవతెలంగాణ-రామన్నపేట



వననర్సరీలో పని చేస్తూ గుండెపోటుతో ఉపాధికూలీ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన శ్యామల లింగమ్మ(55) ఉపాధి హామీ చట్టంలో భాగంగా కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంది. రోజు మాదిరిగానే మండల కేంద్రంలోని అటవీశాఖ ఆధ్వర్యంలోని వననర్సరీలో కవర్లలో మట్టినింపుతూ పనిచేస్తుంది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సుస్తిగా ఉందని ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే 108 లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు పరీక్షించి మృతి చెందిందని నిర్ధారించారు.అప్పటిదాకా అందరితో కలిసి పని చేసిన లింగమ్మ మృతి చెందడంతో తోటి కూలీలు దిగ్భ్రాంతికి గురయ్యారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన నోముల స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి నోముల స్వామి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి అక్రమ్, చల్ల సత్యప్రకాష్, నోముల మల్లేష్, యువజన నాయకులు నోముల ప్రవీణ్, నోముల విష్ణు, సుర్వి సతీష్, నోముల వంశీ, చిప్పలపల్లి స్వామి , చిప్పలపల్లి రామచంద్రం, నోముల లింగయ్య, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

త్వరలోనే బునాదిగాని, బొల్లేపల్లి కాలువల వెడల్పు పనులు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని బునాదిగాని కాలువ బోల్లేపల్లి కాల్వల వెడల్పు పనులను త్వరలో ప్రారంభించి రైతులకు నీరందేలా కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసగృహంలో మండలానికి చెందిన రైతులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులుగా బునాదిగాని కాలువలో గుర్రపుడెక్కా ఆకు తొలగించడం ఎమ్మెల్యే సొంత నిధులు వెచ్చించడం సర్వత్ర మండల ప్రజలు అభినందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోటోళ్ళ శ్యామ్‌గౌడ్, పింగళిరెడ్డి, సురకంటి జంగారెడ్డి, గడ్డం బాలకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

పల్లం గణేష్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన పల్లం గణేష్‌గౌడ్ అకస్మాత్తుగా మరణించడంతో ఆయన కుటుంబానికి ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్ గురువారం అందించారు.ఆపదలో ఉన్నవారికి తనకు ఉన్నంతలో సహాయం చేయడం నేను ఎంతో అదృష్టంగా భావిస్తానని తెలిపారు.అనంతరం గణేష్‌గౌడ్ కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాతరాజు యాదయ్యయాదమ్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు మెట్టు మహేశ్వర్‌రెడ్డి, చెన్నగోని రామస్వామి,నరసింహ,రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ విస్తృతసాయి సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్ మాట్లాడుతు పదేండ్ల కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసి త్వరలో జరగబోయే స్థానిక సంస్థాగత ఎన్నికలలో భారీ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలుపించాలన్నారు. అనంతరం కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీ గ్రామశాఖ కన్వీనర్‌గా సమిరెడ్డి జనార్ధన్‌రెడ్డిని నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక్షసపు, బూటకపుపాలనతో విసిగిపోయి కాంగ్రెస్ నుంచి గుత్త బాల్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతలదామోదర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు , కురుమనాయకులు మెట్టు మహేష్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి అల్మస్‌పేట కృష్ణయ్య, సీనియర్‌నాయకులు కోర్పురి లింగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం, బోదాసు వెంకటయ్య, నీల శేఖర్, గంగదేవి రమేష్, లింగస్వామి, శంకర్, యువజన విభాగం అధ్యక్షులు కట్ట రంగనాథ్, కోర్పూరి గణేష్,దొడ్డి గణేష్, సందీప్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హైదరాబాద్ నాగోల్ కల్యాణ లక్ష్మిగార్డెన్స్‌లో పందాల నవీన్ కుమార్‌గౌడ్ కుమారుని వివాహానికి ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్, జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్‌రెడ్డి కలిసి వివాహ వేడుకలకు హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుధీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన కల్లు గీత కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-మోటకొండూరు

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణ, ఉపాధ్యక్షులు వి.వెంకటనరసయ్య, బొలగాని జయరాములు గురు వారం హైదరాబాదులోని బీసీ సంక్షేమ భవన్‌లో కలిశారు. రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురై మృతి చెందిన వారి కుటుంబాలకు, వికలాం గులైన వారికి ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు రూ.7.90కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా కృషి చేయాలన్నారు.వృత్తిలో ప్రమాదానికి గురై మృతి చెందిన, వికలాంగులైన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థికసాయం కొనసాగించాలని కోరామన్నారు.వెంటనే వారు స్పందించి ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ప్రయత్నం చేస్తానని, త్వరలో బాధితులకు అందేలా చూస్తామని తెలిపారని పేర్కొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు కాటేకార్ కృష్ణ కుమార్తె తేజశ్రీ వివాహం, నల్లగొండకు చెందిన నర్సోజీకుమారుడు ప్రశాంతుతో గురువారం దినేష్ గార్డెన్లో అంగరంగ వైభవంగా జరగగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బీజేపీ రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



నిరంతర ప్రక్రియగా వైద్య శిబిరాలు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- ఆపరేషన్లు చేయిస్తూ ఆత్మీయ పలకరింపు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



నియోజకవర్గంలోని ప్రతి తల్లికి ప్రతి తండ్రికి కన్నకొడుకు లాగా మారి కంటి ఆపరేషన్లు చేయిస్తున్నానని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కలిసి పండ్లు పంపిణీ చేయిస్తూ ఆప్యాయతగా పలకరించారు.మునుగోడు నియోజకవర్గంలో కంటిచూపుతో బాధపడుతున్న ఏ ఒక్కరు ఇబ్బంది పడొద్దంటూ ఉచిత కంటి వైద్య శిబిరాలకు కీర్తిశేషులు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ఈ వైద్య శిబిరాలు నిరంతర ప్రక్రియ లాగా కొనసాగిస్తున్నారు.జనవరి 19 2025 న మొదటి విడత వైద్య శిబిరానికి అనూహ్యమైన స్పందన వచ్చింది.ఆ రోజు 1058 కి వైద్య పరీక్షలు నిర్వహించగా 216 మందికి ఆపరేషన్లు పూర్తి చేయించారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆపరేషన్లు చేయించి అలాగే వదిలేయకుండా మరలా వారికి వైద్యపరీక్షలు చేయించి కంటి పనితీరును డాక్టర్ల సాయంతో పరిశీలించారు.ఫిబ్రవరి 9న మరొక 313 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి 108 మందికి కంటి పరీక్షలు చేయించారు.ఇప్పటికే 1371 మందికి వైద్య పరీక్షలు చేసి 324 మందికి కంటి ఆపరేషన్‌లు పూర్తి చేయించారు.అటు రాజకీయం ఇటు వ్యాపారంలో బిజీ షెడ్యూల్‌లో కూడా హైదరాబాదులోని శంకర కంటి ఆస్పత్రిలో నిరంతర ప్రక్రియ కొనసాగుతాయన్నారు.ఆపరేషన్ చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆత్మీయంగా పలకరించి మీకు నేనున్నాను అనే భరోసా కల్పించారు. రాబోయే నాలుగేళ్ల కాలంలో మునుగోడు నియోజకవర్గంలో పదివేల మంది ప్రజలకు మెరుగైన కంటి వైద్య చికిత్సలు అందించి ఆదుకుంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చేయడానికి మంత్రి పదవి వస్తే మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.మంత్రి పదవి వచ్చినా ..రాకపోయినా సామాజిక సేవలో ఉన్న తృప్తి వ్యాపారంలో,రాజకీయంలో ఉండదన్నారు.

కొలనుపాక వాగుపై హైలెవెల్ బిడ్జి నిర్మించాలని రాస్తారోకో



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక పెద్దవాగుపై హైలెవెల్ బిడ్జిని నిర్మించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం వాగు వద్ద రాస్తారోకో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గ్రామానికి పెద్దవాగు వద్ద రాకపోకలు జరపడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు ప్రమాదలకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన హైలెవెల్ బిడ్జిని వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం వస్తే గ్రామం జల దిగ్బంధంలో ఉంటుందని తెలిపారు.కొలనుపాక చుట్టూ ఉన్న వాగులపై వంతెనలను నిర్మించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడం మూలంగా, తాగునీరు కు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని గ్రామంలో ఉన్న పాత నల్లాల బావి నుండి పైప్ లైన్ ఏర్పాటు చేసి గ్రామానికి నీటిని అందించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ శుద్ధ నీటిప్లాంటు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు మాసాపేట రాజు, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి ,మామిడాల సోమయ్య, గంగుల శ్రీనివాస్,నాయకులు మామిడాల బాలమల్లేశం,బోగ శ్రీనివాస్, మామిడాల భానుచందర్, మామిడాల ప్రవీణ్, రాజబోయిన కొండల్, బాశెట్టి రాజు, అంకం రాజు,ఎర్రంబెల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బీఆర్ఎస్ పోరాట ఫలితమే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే సాధ్యమైందని ఆలేరు మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్‌గౌడ్ అన్నారు.ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కమలమ్మ జనార్ధన్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. బీసీ కులగణన సమగ్రంగా జరగలేదని బీఆర్ఎస్ ఆరోపించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి బీసీ కులగణన చేపట్టి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయించడంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కీలకపాత్ర వహించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ మెడలు వంచి ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు మార్పు జరిగితే రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు భిన్నంగా పాలన కొనసాగిస్తారని ప్రజలు ఊహించి ఓట్లు వేస్తే, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో బీసీల కులవృత్తులను ఆదుకోవాలని దృఢసంకల్పంతో కేసీఆర్ చేనేత కళాకారుల కోసం, గొర్రె కాపర్ల కోసం, మత్స్యకారుల కోసం అద్భుతమైన సంక్షేమ పథకాలు అందించే వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కెసిఆర్ వైపు చూస్తున్నారని ఆయన దీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుండు సున్నా రావడం ఖాయమని తెలిపారు.కేసీఆర్ సంక్షేమపథకాలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, బీఆర్ఎస్ యూత్ నాయకులు పూలశ్రవణ్, టింకు, మైనార్టీ నాయకులు ఎండి ఫయాజ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు,సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు పాల్గొన్నారు.

చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- చేనేత జౌళి శాఖ ఏడీఓ సాయికుమార్

నవతెలంగాణ-రామన్నపేట

చేనేత వృత్తిదారులు కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడీఓ సాయికుమార్, కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్ కోరారు. స్థానిక టెర్రికాటన్ చేనేత సహకార సంఘంలో గురువారం చేనేత వృత్తిదారుల నుండి నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకం దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నకు చేయూత త్రిఫ్ట్ ఫండ్ పథకం ప్రారంభించారని, అర్హులైన ప్రతి నేతన్న దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 15 వరకు దరఖాస్తుల స్వీకరించి, మరసటి రోజు నుంచే క్షేత్రస్థాయికి వెళ్లి మొగ్గల పరిశీలన చేస్తామని వారు తెలిపారు. అర్హులైన వారినే గుర్తిస్తామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో 11 వేల మంది నేతన్నలకు త్రిఫ్టఫండ్ వర్తించిందని తెలిపారు. ప్రస్తుతం అందరి నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని, ఇప్పటివరకు 6వేల మంది దరఖాస్తు చేశారన్నారు.నాలుగు వేల దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నామని వారు తెలిపారు. కార్మికుల్లో పొదుపు అలవాటును ప్రోత్సహించడంతో పాటు వారికి సామాజికభద్రత ఈ పథకాలు కల్పిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సీడీఈ శ్రవణ్, చేనేత సహకార సంఘం దొంత నాగరాజు, నేత వృత్తిదారులు సంగిశెట్టి నారాయణ, సత్యనారాయణ, దొంత శ్రీరాములు, అందే పాండరీ, సత్తయ్య వనం అంబఋషి, ఈపూరి వెంకటేశం, మిర్యాల జానకిరాములు, రవ్వ నరసింహ, సంగిశెట్టి బాబు, రవ్వ చందు, తదితరులు పాల్గొన్నారు.

గుండు నర్సమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్‌గౌడ్ నానమ్మ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండు ముత్తయ్యగౌడ్ తల్లి గుండునర్సమ్మ దశదినకర్మ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన అంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ,సుబ్బారు బీరు మల్లయ్య,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శి లు నీల ఓంప్రకాష్ గౌడ్,రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కేశపట్నం రమేష్,జడల యాశిల్‌గౌడ్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శెట్టి శ్రీకాంత్‌యాదవ్,కళ్లెం కృష్ణగౌడ్,జక్కుల చంద్రయ్యయాదవ్,శెట్టి అశోక్ యాదవ్,భరత్‌గౌడ్,మాటూరి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల లింగయ్య కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగుల వెంకటరాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు తాటిపాముల శేఖర్‌గౌడ్, ఎర్రోళ్ల నరసింహ, ఆవునుగంటి నగేష్, తాళ్లపల్లి సత్తిరెడ్డి, జెల్లా వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి, రావిటి రమేష్, తాటిపాముల లింగస్వామి, పోచబోయిన మల్లేశం, బర్ల బాబురావు, నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో సమావేశం

భువనగిరి కలెక్టరేట్ :స్థానిక ఎంపీడీఓ రాజకీయ పార్టీ ప్రతినిధులతో గురువారం ఎంపీడీఓ సీహెచ్. శ్రీనివాస్ అధ్యక్షతన మండల ప్రాదేశిక నియోజకవర్గం, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పోలింగ్‌స్టేషన్‌లో జాబితాపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీజేపీ నుండి సురేష్‌రెడ్డి, సీపీఐ(ఎం) నుండి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య బీఆర్ఎస్ నుండి జ.పాండు, టీడీపీ నుండి ఎర్ర బోయిన రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నుండి ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీఓ దినకర్ పాల్గొన్నారు.

20న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 20న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ నుంచి ఇందిరాపార్క్ వరకు ప్రదర్శన,ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి పిలుపునిచ్చారు.గురువారం మండలకేంద్రంలో ధర్నా విజయవంతం కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య, ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,నాయకులు చిర బోయిన కొమురయ్య,చింతకింది సత్యనారాయణ, వంగాల మధుసూదన్‌రెడ్డి, బుడిగె లక్ష్మయ్య పాల్గొన్నారు.



చిల్డ్రన్ హోమ్‌లో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

ఇండియన్ రెడ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాలసదనం, గ్రేస్ చిల్డ్రన్‌హోమ్‌లో పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ పట్టణ శాఖచైర్మెన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనాథలకు, విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి సేవా గుణం కలిగి ఉండాలని కోరారు. రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పాటు అంది స్తుందన్నారు. సీపీఆర్‌పై అవగాహనా సదస్సులు ,రక్తదాన శిబిరం ,ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న రెడ్‌క్రాస్ సంస్థలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని సొసైటీకి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు అంకితభావంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని కోరారు.దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సి.చంద్రశేఖర్, జంపాల అంజయ్య , బండారు జయశ్రీ,వి.భాస్కర్‌రెడ్డి, రవీందర్, సుజావుద్దీన్, రమేష్ పాల్గొన్నారు.





కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మహిళలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశం కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి మహిళ ప్రతిష్టాత్మకంగా మెంబర్‌షిప్ చేయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు పథకాలను ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కార్యకర్తలు చూడాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా కార్యక్రమాలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీబాయ్, బ్లాక్ అధ్యక్షురాలు అంజమ్మ, మండల అధ్యక్షురాలు రేణుక ,సబిత,పాము అనిత, స్వాతి, వనజ, లతా, రేణుక,కవిత,మాధవి,జ్యోతి, శ్రీలత, కవిత, జ్యోతి, శిరీష,భానుమతి, రేణుక, రమ తదితరులు పాల్గొన్నారు.



ఉసిరిలే వాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామం నుండి భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి ఉసిరిలే వర్రె వాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం బస్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రజలచే సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కోసం సంబంధిత అధికారులు, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చొరవ చూపి బిడ్జి నిర్మాణాన్ని యుద్ధప్రతిపాదికన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, శాఖ కార్యదర్శి చిక్క భిక్షపతి, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, వార్డుసభ్యులు రాసాల కృష్ణ గ్రామ ప్రజలు పులి లక్ష్మీనరసయ్య, మర్రి వెంకటేశం, హరిలాల్, రాంపల్లి సత్తయ్య, రాసాల శ్రీశైలం, ఉడుత రామచంద్రయ్య, ముదిగొండ బాలకృష్ణ, మచ్చ శ్రీను, రాసాల బుచ్చయ్య, కస్తూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా పోలింగ్‌స్టేషన్‌లపై మండల రాజకీయ పార్టీలతో ఎంపీడీవో సత్య ఆంజనేయప్రసాద్ సమావేశం నిర్వహించారు. పోలింగ్‌స్టేషన్ వివరాలు తెలియజేస్తూ సలహాలు, సూచనలు తీసుకున్నట్లు ఎంపీడీవో సత్య ఆంజనేయప్రసాద్ తెలిపారు. మండలంలో 39 పోలింగ్‌స్టేషన్లను ఏర్పా టు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయ కులు దూపటి వెంక టేష్, కే.వెంక టేశ్వర రాజు, చెక్క వెంకటేష్, చౌడ బోయిన కనకయ్య, పిక్క గణేష్ తది తరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 93.22 శాతం మార్కులు సాధించిన బైరోజు నేహాలత

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాల్లో శేర్‌లింగంపల్లి గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సెకండియర్ చదువుతున్న బైరోజు నేహాలత 93.22 పర్సంటేజ్ సాధించింది. ప్రతిభ కనబరిచిన నేహాలతను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీడీడీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్,గురుకుల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిని,ప్రిన్సిపాల్ కల్పన అభినందించారు. చదువుకు పేదరికం అడ్డు కాదని వారు కొనియాడారు.

అగ్రో ఇండస్ట్రీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బీఎంవీవి అగ్రో ఇండస్ట్రీస్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నకిరేకల్ పట్టణానికి చెందిన వంటెపాక ప్రేమ్‌కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే!

- 42 శాతం కోటా తేలితేనే ఎన్నికలు
- కుల గణనపై ప్రభుత్వ నజర్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే! అని రాష్ట్ర మంత్రివర్గం చెప్పకనే చెప్పేసింది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో బిల్లును ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపుతామని రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ప్రకటించింది.దీంతో గతేడాదిగా ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేదని అధికారులు పేర్కొంటున్నారు.ఈనెల 15 వరకే ఎన్నికలకు సంబంధించి శిక్షణలు పూర్తి చేయడం సర్వం సిద్ధం చేయాల్సిందేనన్న ఆదేశాలు గతంలో అందిన విషయం విధితమే. తాజాగా బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంతో స్థానిక ఎన్నికలు మరో రెండు నెలలు వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆమోదం పొందడం ఆమోదపత్రాలను కేంద్రా ప్రభుత్వానికి పంపి చట్టబద్ధత ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడం స్థానిక ఎన్నికలకు మరోసారి బ్రేక్ పడినట్లైంది.ఇప్పటివరకు మొదట పరిషత్ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని సర్వత్రా జరుగుతున్న చర్చలకు ఫుల్ స్టాప్ పడింది.ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధుల స్థానంలో ప్రత్యేకఅధికారులు కొనసాగుతున్నారు.మరికొంత కాలం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగాక తప్పదని అనిపిస్తుంది.

.42 శాతం కోటా తేలితేనే ఎన్నికలు..

కామారెడ్డిలోజరిగిన కాంగ్రెస్ బీసీల సదస్సులో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో దానికి తగ్గట్టుగా కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కుల, ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వే నిర్వహించింది.వాటి వివరాలు వెల్లడయ్యాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్లు 50 శాతం వరకే ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు పోనూ మిగిలినవి బీసీలకు రిజర్వ్ చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది.బీసీ డెడికేటెడ్ కమిషన్ సైతం తమ నివేదికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి అప్పగించింది. దాని ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వాల్సి ఉంది.

కులగణనపై ప్రభుత్వ నజర్...

ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ , కులసర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నవంబర్ లో నిర్వహించారు. సర్వే ఆధారంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.అలాగే కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరోసారిఅవకాశం కల్పించింది. ఈనెల 16 నుంచి నుంచి 28 వరకు మూడు పద్ధతుల్లో నమోదు చేసేందుకు మరో అవకాశం కల్పించింది. ప్రభుత్వం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ని ప్రకటించి ఆ నెంబర్ కు ఫోన్ చేస్తే వారి ఇంటికి సర్వే చేయడం. సర్వేలో పాల్గొని వారు నేరుగా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి నమోదు చేసుకోవడం. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

గర్భిణీ స్త్రీ ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో హైరిస్క్ గర్భిణీ స్త్రీల స్థితిగతులు తెలుసుకోవడం కొరకు కలెక్టర్ మొదలుకొని, అందరు జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులతో సహా అందరు వైద్యాధికారులను ఒక్కొక గర్భిణి స్త్రీ ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం చేసుకునేలా ప్రేరేపించే కార్యాచరణను రూపొందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.యం. మనోహర్‌కు కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టర్ వైద్యాధికారులకు గూగుల్ మీట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉదయం 9 గంటలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, యాదాద్రి భువనగిరి జిల్లా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు.. పై సూచించిన అధికారులు ఫిబ్రవరి 20 నుండి 31 మార్చ్ వరకు ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఇంటికి సోమవారం సాయంత్రం 05 గంటలకు వెళ్లి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొవాలన్నారు. వారికి న్యూట్రిషన్ కిట్ ఇచ్చి వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తేవాలని సూచించారు. జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీ సాధరణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రయివేట్‌ఆస్పత్రుల్లో ప్రసవాలను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ స్త్రీకి అందుతున్న వైద్య సేవలు, వారికి అవసరమైన సలహాలు, సూచనల కొరకు యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం నందు కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలు, వాళ్ళు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు ప్రభత్వాస్పత్రిలో ప్రసవం జరిగేలా ప్రోత్సహించడం కొరకు ఈ కాల్ సెంటర్ ద్వారా ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు కాల్ చేయడం జరుగుతుందని తెలిపారు.

అధికారుల తీరుతో పరిష్కారం కాని ప్రజల సమస్యలు

రాజపేట: రాజపేట మండలంలోని వివిధ శాఖల అధికారులు సకాలంలో రాకపోవడం, ప్రజల సమస్యల పరిష్కారం చేయకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్ ఆరోపించారు. గురువారం రాజపేటలో ఆయన మాట్లాడారు. సంవత్సర కాలం నుండి వివిధ శాఖల అధికారుల నిర్లక్ష్యం రోజురోజుకు పెరిగిపోయిందన్నారు. మండల ప్రత్యేక అధికారి, ఎస్సై, ప్రభుత్వ వైద్యాధికారి లు విధులు సక్రమంగా నిర్వర్తించ లేదనే ఆరోపణతో సదరు ముగ్గురు అధికారులపై వేటుపడడంతో ఇతర మండలాలకు బదిలీ అయినట్లు తెలిపారు.

ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్‌ను పెంచాలి

నవతెలంగాణ-నల్లగొండ



ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9000 పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరువు భత్యం చెల్లించాలని, తక్షణమే హయ్యర్ పెన్షన్‌ను వివక్షలేకుండా అందరికీ వర్తింపచేయాలని ,ఈపీఎఫ్ నిధుల ప్రైవేటీకరణను ఆపాలని, రద్దు చేసిన రైల్వే రాయితీలను పునరుద్ధరించాలని, ఉచిత వైద్య సౌకర్యాన్ని కల్పించాలని, ఉచిత రేషన్ అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కమిటీ గౌరవ కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రికి వినతిపత్రాన్ని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపిఎఫ్ఓ) నల్లగొండ జిల్లా కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ దేశంలో 78 లక్షల ఈపీఎస్ పెన్షన్ల సమస్యలను పరిష్కరించమని కేంద్ర ప్రభుత్వానికి అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్న ఇప్పటివరకు వారి నుండి సానుకూల స్పందన రాలేదన్నారు.ఈపీఎస్ 95 పెన్షన్ పథకం 15/11/1995 నుండి అమలు జరుగుతున్నదని, ఈ పెన్షన్ పథకం ఉద్యోగులు కార్మికులు పొదుపు చేసుకున్న సొమ్మును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగిస్తున్న ఫలితంగా మూడు దశాబ్దాలకు పైగా పనిచేసే లక్ష రూపాయల జీతం పొందిన ప్రభుత్వ సహకార రంగ సంస్థల ఉద్యోగులు రూ.2000 లోపు పెన్షన్ పొందుతున్నారన్నారు.సుప్రీంకోర్టు 2022 నవంబర్‌లో ఇచ్చిన తీర్పు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు.2014 ఎన్నికల సందర్భంగా వారు ఇచ్చిన హామీలను మరిచారన్నారు. వీటి అమలు కోసం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా అనేక నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేసిందన్నారు.ఢిల్లీలో కూడా జంతర్‌మంతర్ వద్ద ధర్నాలు చేసిందని ,వీటి అమలు కోసం నిరంతర పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండి.అబ్దుల్‌ఖాదర్, నల్లగొండ డివిజన్ కార్యదర్శి గుండాల భిక్షమయ్య పాల్గొన్నారు.

అన్ని పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రాజపేట

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కూతల నాగవేణి అధ్యక్షతన అన్ని పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ఆవుల కిషన్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కట్నం కోసం వేధిస్తూ గొడ్డలితో దాడి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన భాషపాక సైదులు తన భార్య వరమ్మను అధిక కట్నం కావాలని వేధిస్తూ గొడ్డలితో ఆమె తలపై, చేతిపై కొట్టగా బలమైన గాయాలయ్యాయి. బాధితురాలి తల్లి బకరం రేణుక ఫిర్యాదు మేరకు ఎస్సై క్రాంతికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కులగణన రీ సర్వేను స్వాగతిస్తున్నాం

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల కింద చేసిన కుల గణనలో బీసీల లెక్కలు తక్కువగా చూపించడాన్ని బీసీలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాం. యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు.గురువారం ఆ సంఘం సమావేశంలో మాట్లాడుతూ బీసీల లెక్కలు తప్పుగా చూపించి బీసీలను మనోవేదనకు కాంగ్రెస్ ప్రభుత్వం గురిచేసిందన్నారు.జనాభాలో అత్యధికంగా ఉంది బీసీలే అని ఆనాడు గత ప్రభుత్వం చెప్పిన కూడా గత ప్రభుత్వం కంటే తక్కువ లెక్కలు చూపించి బీసీలను కించపరిచిన కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీలందరూ పెద్దఎత్తున ఉద్యమం చేయడం వలన ప్రభుత్వం దిగొచ్చి తెలంగాణలో కులగణన రీ సర్వే ప్రారంభానికి పూనుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించే కుట్రలో భాగంగానే బీసీల లెక్కలు తప్పుగా చూపించారని ఆయన హెచ్చరించారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానికఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత చేయాలని కోరారు. పార్టీపరంగా ఇస్తామంటే ఒప్పుకునేదిలేదన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానికఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈనెల 16 నుండి 28 వరకు రీసర్వేలో ప్రతి ఒక్కరు కుటుంబంలో పూర్తి లెక్కలు చెప్పి బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు.ప్రతి బీసీ సోదరుడు కులగణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మురళియాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, నరేష్, హరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మల్లేశ్

నవతెలంగాణ-అర్వపల్లి



బీఆర్ఎస్ అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా కట్టెల మల్లేష్ ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రమైన అర్వపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సమావేశంలో గ్రామ శాఖ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధులుగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కాపా వెంకటేశ్వర్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కడారి నరేష్ యాదవ్, ఆ శాఖ ఉపాధ్యక్షుడుగా మామిడి సైదులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బైరబోయిన సంతోష్ ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి ఆడెపు సురేశ్ ముదిరాజ్, కోశాధికారి కొమారి నాగరాజు, కార్యవర్గ సభ్యులు బింగి మధు యాదవ్,కొప్పోజు వెంకన్న,కుంభం వెంకన్న ముదిరాజ్, పులిచెర్ల సంపత్ యాదవ్,బింగి సాయి యాదవ్, ఏశమల్ల రవి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరబోయిన పెద్దయ్య, తూటిపెల్లి మల్లేష్, కనుకు నాగరాజు, బైరబోయిన వెంకన్న,మామిడాల రాజ లింగం,దావుల లింగయ్య, జోర్క చంద్రయ్య, దాసరి ఊశయ్య,పులిచెర్ల ప్రభు,ఎల్లెంల శ్రీకాంత్, బత్తుల వెంకటేశ్వర్లు, మనుబోతుల నరేష్,అంకిరెడ్డి వెంకన్న,జిల్లా కిరణ్, మాగి పరమేష్,కట్టెల సైదులు, నంద పృథ్వి,మామిడి ప్రవీణ్,అంకిరెడ్డి లింగయ్య,అంకిరెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు మేతగా.. పంటచేలు

- నీరందక పొట్టదశలో ఎండుతున్న వరిచేలు
- ఎండిన చేలను గొర్రెలకు మేతకు అమ్ముకుంటున్న వైనం
- నీటికోసం అదనంగా బోర్లేసుకుంటున్న రైతులు
- ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలంటున్న రైతులు

నవతెలంగాణ-మునగాల



ఎస్సారెస్పీ కాల్వ నీరు అందక మండలంలోని నేలమర్రి నూర్జాన్ పేట గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలు నిలువునా ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ నీరు వస్తుందనే ఆశతో రైతులు బోరు బావుల కింద వరి పంటలు సాగు చేశారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచే బోర్లు బిక్కిపోయాయని రైతులు తెలుపుతున్నారు. ఎస్సారెస్పీ నీరందితే ఈ పరిస్థితి వుండేది కాదని రైతులు పెర్కొంటున్నారు. తీరా పొట్ట దశలో వున్న పొలాలను రైతులు పశువుల మేపుతున్నారు. నూర్జాన్ పేటకు చెందిన రైతులు ఎండిన పైరును పెన్పహాడ్ మండలం అన్నారం యాదవులకు గొర్రెల మేత కోసం అమ్ముకున్నామని తెలిపారు. గత ఆగష్టులో భారీ వర్షాలు కురిశాయి. దీంతో భూగర్భ జలాలు పెరిగాయనే ఆశతో ఈ యాసంగిలో కూడా వరి పంట లను సాగు చేశారు. ఎస్సారెస్పీ నీరు చుక్క కూడా రాకపోవడంతో రైతుల వెతలు మరింత అధికమయ్యాయి. ఎండుతున్న పొలాన్ని కాపాడుకునేందు నేలమర్రి గ్రామానికి చెందిన నలబోలు సుబ్బారెడ్డి అనే రైతు నెర్రె బారిన పొలంలో బోరు వేయటం కనిపించింది. బోరు సక్సస్ అయి నీరు వస్తుందో రాదోనని రైతు బెంగ పడుతున్నాడు. తీరా నోటికాడికి వచ్చిన పొలాలను పశువులు మేకల పాలైయ్యాయని పలువురు మొత్తుకుంటున్నారు. నేలమర్రి, నూర్జాన్ పేట గ్రామాల్లో ఇప్పటికే సుమారు 70 నుంచి వంద ఎకరాల వర కు పంటలు ఎండిపోయాయని తెలుపుతున్నారు. మరో వారం పది రోజుల్లో ఇంకా పొలాలు ఎండి పోయో అవకాశం వుందని చెప్పారు. అన్ని రకాల పెట్టుబడులు పెట్టి నష్ట పోయామని బావురు మంటున్నారు.ఎస్సారెస్పీ నీటి నమ్మి నిలునా మునిగామని నేలమర్రి గ్రామానికి చెందిన గుడిపూడి అ నిల్ అనే రైతు తెలిపారు.కౌలు చే సిన పొలం తో కలిపి మొత్తం 8ఎ కరాల్లో వరి సాగు చేశానని చెప్పా రు.ఇప్పటికే 3న్నర ఎకరాలు ఎండిందన్నారు.వ్యవసాయ బోర్లు అడుగంటాయన్నారు. రోజు రోజుకు బోరులో నీరు తగ్గుతుందని తెలిపారు. వున్న పొలం కూడా చేతికి వచ్చేది కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్ కిరాయిలు, నాటు కూలీలు, కలుపు మందులు ఇలా అన్ని రకాల పెట్టుబడులు పెట్టి చివరకు నష్టాల పాలయ్యానని చెప్పారు. వేసంగిలో సాగు చేసిన 8 ఎకరాలకు వ్యవసాయ ఖర్చుల కోసం లక్షన్నర పెట్టుబడులు పెట్టానన్నారు.

నూర్జాన్‌పేటకు చెందిన రైతు వెంకన్న ఎండిన పొలాన్ని కొడవలితో కోసి గేదెల మేతగా ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఆరు ఎకరాల పంటఎండి పోయిందని తెలిపారు. ఇంకా ఈదుల వాగు తండా, మొర్సకుంట తండాలలో కూడా నీటి ఎద్దడి మొదలైందని తండా వాసులు తెలుపుతున్నారు. నీరు లేక అనేక బోర్లు ఆగిఆగి పోస్తున్నాయని అంటున్నారు. సాగు చేసిన పంటలు కాపాడుకు నేందుకు గిరిజనులు సతమత మౌతున్నారు. ఎస్సారెస్పీ నీరు రాకపోవటంతో రైతుల ఇబ్బందులు మరింత అధికమైయ్యాయి. వారబంధి పద్ధతిన నీటిని విడుదల చే స్తామని చెప్పిన హామీలు అమలు జరగటం లేదన్నారు.ఈ వేసంగి సీజన్ లో ఇప్పటి వరకు తమ గ్రామాలకు ఒక్క చుక్క నీరు కూడా రాలేని ఆరోపించారు.ఇప్పటికైనా రైతుల నీటి కష్టాలను దృష్టిలో వుంచుకొని ఎస్సారెస్పీ నీటిని వి డుదల చేయాలని ఆయా గ్రామా ల రైతులు కోరుతున్నారు.

మూడున్నర ఎకరాలు ఎండింది

గుడిపూడి అనిల్ (రైతు నేలమర్రి)



నేను శ్రీ రాంసాగర్ నీటిని నమ్ము కొని ఎనిమిది ఎకరాలు సాగు చే శాను.బోర్లు బిక్కి పోయి ఇప్పటికే మూడున్నర ఎకరాలు ఎండిపోయింది. గేదెలను మేపుతున్నాను. కాల్వ నీరు రాని కారణంగా బోర్లు ఎండి పోయాయి.వున్న పొలం కూడా ఎండిపోయో అవకాశం వుంది.కాల్వకు నీటిని విడుదల చేయాలి.

ప్రభుత్వం పంటలను కాపాడాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం



ఎస్సారెస్పీ కి నిరంతరం గా నీటిని విడుదల చేసి ఎండుతున్న పంట లను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. కాల్వ నీటిని నమ్ముకొని బోర్లకింద వరి పంటలు సాగు చేశారని చెప్పారు. వారబంధి పద్ధతిన కాల్వచివరి భూములకు నీరందటం లేదని చెప్పారు. దీంతో రైతుల పంటలు నిలువునా ఎండిపోతున్నాయని తెలిపారు. వెంటనే కాల్వకు నీటిని విడుదలచేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు

- ముగ్గురి అభ్యర్థులు ఉపసంహరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయప్రతినిధి

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారు.గురువారం జరిగిన ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా 3 అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు , వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. ఉపసంహరించుకున్న వారిలో స్వతంత్ర అభ్యర్థులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి ఉన్నారు. ఈనెల మూడు నుంచి పదో తేదీ వరకు జరిగిన నామినేషన్లలో మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు.నామినేషన్ల పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థి తుండు ఉపేందర్ సంతకాలు చేయకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు ఉన్నట్లు రిటర్నింగ్ అధికారికి ప్రకటించారు.

ఐహెచ్‌ఆర్సీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరిగా వెంకటరామరాజు



నవతెలంగాణ-హాలియా

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా మండల కేంద్రం పేరూర్‌కి చెందిన చవ్వాకుల వెంకట రామరాజుని నియమిస్తు హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్యక్షులు ఇండియా గౌస్ చేతుల మీదుగా నియామక పత్రంఅందుకున్నారు. ఈ సందర్భంగా చవ్వాకుల వెంకటరామరాజు మాట్లాడుతుఐ హెచ్ఆర్‌సి అధ్యక్షునికి మరియు తన ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హ్యూమన్ రైట్స్‌కు తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. రాజు ఎన్నిక పట్ల గ్రామస్తులు మరియు పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం !

- బీసీల లెక్క తేలాకే ఎన్నికలు !
- ఏర్పాట్లు సిద్ధం చేసుకున్న అధికారులు
- నిరాశలో ఆశావహులు

నవతెలంగాణ-సూర్యాపేట

స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట, యాద్రాద్రి, నల్గొండ జిల్లాలోని 1740 పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జనవరి 31న సర్పంచిల పదవీకాలం ముగిసింది. అదేవిధంగా 73 జెడ్పీటీసీ, 764 ఎంపీటీసీలకు 2019 మే నెలలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జులై 3 న మండల పరిషత్, జులై 4న జిల్లా పరిషత్‌ల పాలక మండళ్ల పదవీకాలం ముగిసింది.ఇక 19 మున్సిపాల్టీలకు 2020 లో ఎన్నికలు నిర్వహించారు. గత నెల 26 న వాటి పదవీకాలం కూడా ముగిసింది. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాల్టీలు ఎన్నికలు నిర్వహించలేక పోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.కాగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు ప్రారంభమైంది. అయితే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలపై ముందుకెళ్లాలని సర్కారు భావిస్తోంది. దీంతో స్థానిక పోరు ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. సమగ్ర కులగణన చేయడంతో పాటు డెడికేటెడ్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసింది. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మార్చి మొదటి వారంలో కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో తీర్మానం చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

మళ్లీ కులగణన- స్థానిక ఎన్నికలు వాయిదా ?

ప్రభుత్వం స్థానిక ఎన్నికలను మరోసారి వాయిదా వేసుకుంది. రెండు వారాల్లో ఎన్నికల తేదీల ప్రకటన ఉంటుందని ముందుగా ప్రాదేశిక ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనలు.. బాంబుల ప్రకటనల్లాగే తుస్సుమన్నాయి. సీఎం రేవంత్‌తో పాటు ముఖ్య నేతలు, అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమావేశం అయ్యారు. ఎన్నికల తేదీలపై ఓ క్లారిటీ వస్తుందనుకున్నారు. కానీ సమావేశం తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మరోసారి కులగణన చేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో అందరూ షాక్‌కు గురి కావాల్సి వచ్చింది. కులగణన చాలా పక్కాగా జరిగిందని ప్రభుత్వం అదే పనిగా వాదిస్తోంది. అసెంబ్లీలో పెట్టి ఆమోదించుకుంది కూడా. ఆ నివేదిక ఆధారంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు కూడా సమర్పించింది. ఇప్పుడు మళ్లీ రీ సర్వే అని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అనేక విమర్శలకు కారణమయ్యే అవకాశం ఉంది. కులగణన తప్పుల తడక అని తాము వాదించామని ప్రభుత్వం దాన్ని పరిగణనలోకి తీసుకుని మళ్లీ సర్వే చేస్తోందని ఇతర పార్టీలు వాదిస్తున్నాయి. అయితే ప్రభుత్వం గతంలో కులగణనలో నమోదు చేసుకున్న వారికి మాత్రం కాదని.. మొత్తంగా 3.1 శాతం మంది నమోదు చేసుకోలేదని వారి కోసమేనని చెబుతోంది.ఈ నేపథ్యంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీనే ఇప్పుడు కాంగ్రెస్ కు సమస్యగా మారింది. రాజకీయంగా రిజర్వేషన్లు ఇద్దామని రేవంత్ సవాల్ చేశారు కానీ.. అలా ముందుకు వెళ్తే ఇబ్బందులు ఎదురవుతాయని.. మరో ప్రయత్నం చేద్దామని వాయిదా వేస్తున్నట్లు కనిపిస్తుంది. గత ఏడాది నుంచి స్థానిక ఎన్నికలను రేవంత్ సర్కార్ ముందుకు జరుపుకుంటూ పోతోంది.



ఆశావహుల్లో నిరాశ....

తెలంగాణలో వాయిదా పడిన స్థానిక సంస్థల ఎన్నికలు ఆశావహుల్లో నిరాశను పెంచాయి.ప్రధానంగా పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆశావహులు పలు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అక్కడక్కడా కార్పొరేషన్, మార్కెట్, గ్రంథాలయా పదవులు తప్పితే నేటికి కూడా మెజార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత గల పదవులను ఇవ్వలేదు.ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పై ఆశావహులు గురి పెట్టారు.ఇందుకు గాను పోటీ చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. గత కొంతకాలంగా స్థానిక పాలనలో ఉన్న ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశంగా భావించిన ఆశావహులు ఈ ఎన్నికల నిరవధిక వాయిదాతో అస్పష్టతలో పడిపోయారు. గ్రామ పంచాయతీ నుంచి, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, మునిసిపాలిటీలు స్థాయిలో ప్రతినిధులు తమ సమర్థతను ప్రజలకు నిరూపించుకునే అవకాశం కోసం ఎదురు చూస్తున్నా, అనూహ్యంగా మారిన రాజకీయ సమీకరణాలు అనేక ఊహాగానాలకు తావిచ్చాయి. ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేశాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు మాత్రం ఈ వాయిదాను ప్రభుత్వ కుయుక్తిగా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు.ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయమై అధికారిక ప్రకటన రాకపోవడం అస్పష్టతను పెంచింది. ఆశావహులు ఇప్పటికే చాటుమాటుగా చేస్తున్న ఖర్చులు, ప్రచార వ్యూహాలు, ప్రజల్లో సృష్టించిన ఉత్సాహం కొంత మేరకు తగ్గిపోతున్నా వారు ఇంకా అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో నేతలు తమ అనుచరులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ పరిస్థితిని అంచనా వేస్తున్నారు. సమయానికి ఎన్నికలు జరిపితే ప్రజాస్వామ్య స్ఫూర్తి కాపాడబడుతుందనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. అయితే, అధికార పక్షం తనకు అనుకూలంగా ఉన్న సమయాన్ని అంచనా వేసి నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదిలావుండగా పోటీ చేయాలని భావిస్తున్న వారు నిరాశలో ఉన్నప్పటికీ, రాజకీయ సమీకరణాలు మారేలా చూస్తూ వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో ఆశావహులు తమ అవకాశాలు కోల్పోతున్నట్లు భావిస్తూ నిరాశకు గురవుతున్నారు.

వైభవంగా సమ్మక్క, సారక్క జాతర..!

- ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి జానారెడ్డి
- వనదేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే జయవీర్



నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణా కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన చిన మేడారంగా పిలువబడుతున్న నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పొట్టిచేలిమ వద్ద వెలసిన సమ్మక్క-సారక్క జాతర పూజలు గురువారం సంస్కృతి సంప్రదాయాలతో ఆలయ ధర్మ కర్త గుంజా అంజమ్మప్రధాన కార్యదర్శి నాగపురిలక్ష్మి, కార్యదర్శి కృష్ణంరాజు జాతరను ప్రారంభించారు. జాతరకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సాగర్ ఎంఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి హాజరై నిలువెత్తు బంగారం వనదేవతలకు సమర్పించి ప్రేత్యేక పూజలు నిర్వహించారు.ఈ జాతరకు నాగార్జున సాగర్ నియోజకవర్గం, నల్గొండ జిల్లా, ఆంధ్ర ప్రాంతా లనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత మొదటిసారి జరుగుతున్న జాతరకు భారీగా భక్తులు తరలి వచ్చారు.నలుమూలల నుండి వచ్చే భక్తుల అన్నదానం,మంచినీళ్ళ సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ ఛైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి తిరుమల నాథ స్వామి ఆలయ ఛైర్మెన్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ దండు బిక్షం,యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మాజీ సర్పంచ్ లలిత వెంకట్ రెడ్డి, సంజీవ రెడ్డి వున్నారు.

క్యూబిక్ మీటర్ కొలతలను రద్దు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఎన్ఎంఎస్ క్యూబిక్ మీటర్ కొలతలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఉపాధి కూలీలు పని చేస్తున్నటువంటి పని ప్రదేశంలో కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ మ్యానిటరీ సిస్టం ద్వారా పని ప్రదేశాలలో కూలీలు ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మాస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాంకులో జమయితాయని ఇది చట్ట వ్యతిరేక చర్యాని అన్నారు ఈ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఉపాధి కూలీలకు 300 రోజుల పని దినాలను పెంచి రోజుకు 600 రూపాయల కూలీ వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య, సైదమ్మ, కడారి నారయ్య, కే. లక్ష్మమ్మ, ఈదమ్మ పాల్గొన్నారు.

శ్రీ రాధారుక్మిణి వేణుగోపాలస్వామి రథోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా గురువారం స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి - విజయ దంపతుల ఆధ్వర్యంలో రథాంగహోమము వేద పండితులు నిర్వహించారు. ఈ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొని యువకులు, భక్తులు స్వామివారి రథాన్ని పురవీధులలో లాగుతూ ఎంతో ఆనందంతో నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారినీ దర్శించుకున్నారు. జాతర మహోత్సవంలో డీజే పాటలతో మహిళల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, పూల వెంకటయ్య, పానగంటి వెంకటయ్య, కోట రఘునందన్, పెద్దిరెడ్డి మోహన్ రెడ్డి, పున్న కోటేశ్వర్, నక్క చంద్రశేఖర్, కామిశెట్టి పాండు, గుండెబోయిన సత్తయ్య, వీరమల్ల లవయ్య, నాంపల్లి హనుమంతు, నక్క భువనేశ్వర్, నాంపల్లి చంద్రమౌళి, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, ఎదుళ్ళ రాములు, గాదెపాక రమేష్, ఈద శేఖర్, గజ్జల శివారెడ్డి, వీరమల్ల నాగరాజు, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, పంగ కొండయ్య, కోరే శివ, తదితరులు పాల్గొన్నారు.

మృతికి కారణమైన వ్యక్తికి జైలు, జరిమానా

నవతెలంగాణ-మర్రిగూడ

మద్యం మత్తులో అజాగ్రత్తగా ఆటోను, నడుపుతూ ఒకరి మృతికి కారణమైన వ్యక్తికి 8 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5వేలు జరిమాన విధించిన ఘటన గురువారం మండలంలోని వట్టిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎం.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 2021లో మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మల్గిరెడ్డి వెంకట్ రెడ్డి మద్యం మత్తులో తన ఆటోను అజాగ్రత్తగా నడిపి బోల్తా పడి వేయడం జరిగింది. ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన మామిడి శంకరయ్య తీవ్ర గాయాలై మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య మామిడి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మర్రిగూడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, విచారణ నిమిత్తం కేసును కోర్టుకు పంపియడం జరిగింది. గురువారం కేసుపై విచారణ చేపట్టిన అనంతరం జిల్లా న్యాయస్థానం జడ్జ్ దుర్గా ప్రసాద్ నిందితుడు మల్గిరెడ్డి వెంకట్‌రెడ్డికి 8 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5వేల జరిమాన విధించినట్టు తెలిపారు.

శ్యామల కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఉపాధి హామీ కూలీ పని చేస్తూ ఆకస్మికంగా మృతి చెందిన శ్యామల లింగమ్మ కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన ఉపాధి హామీ కూలి శ్యామల లింగమ్మ భౌతికకాయాన్ని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీకి వెళ్లి వడదెబ్బతో మరణించిన శ్యామల లింగమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం 39డిగ్రీల ఎండ ఉండగా పని ప్రదేశాల్లో కనీసం మంచినీటి సౌకర్యం లేకుండా, టెంటు నీడ సౌకర్యం లేకుండా పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఫలితంగా ఉపాధి కూలీలు మరణిస్తున్నారని,దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం కూలీ పని మీద ఆధారపడి జీవించే పేద కుటుంబానికి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిన ఆనంద్, కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, నాయకులు బావండ్లపల్లి సత్యం, గంటెపాక శివ కుమార్, బర్ల బాబురావు, గుండాల భిక్షం, మెట్టు శ్రవణ్, తరీకోప్పుల వెంకటరెడ్డి, కుందూరు వెంకటేష్, బకీరు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఏర్పాటు చేసినటువంటి ఎస్ఎఫ్ఐ ఆరవ మండల మహాసభలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటిన నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించలేదని గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఫుడ్పాయిజన్ గురవుతున్న పట్టించుకోవడంలేదని నేటికీ విద్య రంగానికి 30 శాతం నిధులు మాత్రమే కేటాయించింది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వెంటనే ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని 16 మందితో ఎన్నిక చేయడం జరిగింది. అదేవిధంగా ఈనెల 19, 20వ తేదీలలో నల్లగొండలో జరిగేటటువంటి విద్యారంగ సమస్యల పైన నిర్వహించే 45వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, సిద్దు, విజయ్, శివ, సాయి, మురళి, త్రిష, శైలజ ,పూజా ,దినేష్ పాల్గొన్నారు.

గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్‌పూర్, కునూరు గ్రామాలలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మాట్లాడుతూ గ్రామంలో గల సహజ వనరులు- వాటి వినియోగం, మౌలికసదుపాయాలను, పంటలను, పరిస్థితిలను, సమస్యలు - సాధ్యమైన పరిష్కారాలు మొదలగు అంశాలను గ్రామస్తుల, రైతుల, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం, చపాతీ పటం, సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, ప్రధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణ పటాల ద్వార వ్యవసాయ కళాశాల విద్యార్థినులు వివరించారు.తాజ్‌పూర్ గ్రామంలో మనోజ, వందన, అంజన, మానస, మౌనికబీ కూనూర్ గ్రామంలో రజిత, స్వేత, సౌమ్య, అనూష మొదలగు విద్యార్థినులు వివరించారు. ఈ కార్యక్రమాంతరం, తాజ్పూర్ గ్రామ వ్యవసాయ విద్యార్థినులు వరిలో అధిక దిగుబడికి పాటించాల్సిన మెళకువలను రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు.ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. బి.అనిల్‌కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, గ్రామ అభ్యుదయ రైతులు -శివానంద్, కుమార్, శంకర్, నాగయ్య, బాలయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గణపతిరెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం, గ్రామ పంచాయతీ కార్మికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నాలుగు నెలలకు సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి దసరా పండుగకు సబ్బులు, డ్రెస్సులు ,చెప్పులు మొదలగు వాటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పనిచేస్తున్న సమయంలో ట్రాక్టర్ మీది నుండి పడి మరణించిన కార్మికులకు రూ.10లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.అనివార్య కారణాల వల్ల మరణించిన కార్మికునికి రూ.10లక్షలు, కుటుంబానికి పని కల్పించాలని, ఆక్సిడెంట్ అయి కాళ్లు చేతులు విరిగిన కార్మికులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తూ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు భిక్షపతి, సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్,గ్రామపంచాయతీ కార్మికులు నాగరాజు, శ్రీకాంత్, ప్రమీల, సురేష్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

యుడైస్‌లోని ప్రొఫైల్ వెంటనే అప్‌డేట్ చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

యుడైస్‌లోని ప్రొఫైల్ వెంటనే అప్డేట్ చేయాలని, అపార్‌కార్డుల పని వేగవంతం చేయాలని, బేస్ లైన్, మిడ్లైన్ టెస్ట్ వివరాలను 100శాతం అప్‌డేట్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ కోరారు. జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ కోఆర్డినేటర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అనేక విద్య కార్యక్రమాలపై చర్చించారు. జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఏఏపీసీల ద్వారా పూర్తయిన పనులను మొబైల్ యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఎంఈఓలు అందరూ పదవ తరగతి పరీక్షాకేంద్రాలను సందర్శించి భౌతికవనరులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. రాబోవు 10వ తరగతి పరీక్షలు విషయమై ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్యాలయ సహాయ డైరెక్టర్ ప్రశాంత్‌రెడ్డి,డీసీఈబీ కార్యదర్శి డి.పాండు, ఏసీజీఈ రఘురాంరెడ్డి, ఏఎంఓ శ్రీనివాసులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలకేంద్రానికి చెందిన జీడిమడ్ల మధు-గంగోత్రిల వివాహ మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భరత్,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, బకరం జాని, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పదవి లేకున్నా ప్రజల కోసమే

- గ్రామానికి సాగునీటి కోసం సొంత డబ్బు ఖర్చు
- ఉదారత చాటుకున్న మాజీ ఉపసర్పంచ్ భాస్కర్



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

3 నెలల కింద మండల పరిధిలోని దాతర్ పల్లి చెరువులోకి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వ ఓటీ 2 ద్వారా సాగు నీరందించారు.దీంతో గ్రామ రైతులు వీరివిగా పంటలు వేశారు. ప్రస్తుతం పంట చేతికందే సమయంలో ఎండలు తీవ్రం కావడం తో కొంత మేర పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.దీంతో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాల్నే భాస్కర్ సమస్యను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి మళ్లీ నీటిని విడుదల చేయించేందుకు ఒప్పుకున్నారు. కానీ నీటి విడుదల వలన గ్రామంలోని రైతులు,గీత కార్మికులు నీరు వెళ్లే కాలువ ద్వారా రాక పోకలు కొనసాగిస్తారు.దీంతో కాలువ వద్ద ఇబ్బంది లేకుండా గ్రామస్తులకోసం తన సొంత డబ్బు రూ.40 వేలు ఖర్చు చేసి మాజీ ఉపసర్పంచ్ కల్నె భాస్కర్ పైప్ లైన్ వేయించారు.దీంతో పాటు ఓటీ-2 కెనాల్ వద్ద గండిచెరువుకు నీరు వెళ్ళ కుండా దాతర్‌పల్లికి నీరు వచ్చేలా మట్టిని అడ్డంగా పోయించారు.గ్రామ చెరువులోకి నీరు సాఫీగా వచ్చేందుకు సొంత డబ్బుతో కాలువ పూడిక తీయించారు.పదవి లేకున్నా ప్రజల కోసం పాటుపడుతున్న కల్నె భాస్కర్ కృషిని ఆ గ్రామ ప్రజలు కూడా అభినందిస్తున్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న బాటలోనే ముందుకెళ్తున్న



భాస్కర్ పదవి ఉన్నా..లేకున్నా ప్రజల కోసం నిరంతరం పాటుపడే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న బాటలోనే తాను కూడా ముందుకెళ్తున్నా. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం మరువలేనిది.సొంత నిధులతో తమ గ్రామానికి నీరు వచ్చేందుకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నిర్మించాడని కొనియాడారు. అడగగానే గ్రామానికి మళ్లీ నీళ్ల ఇచ్చేందుకు ఒప్పుకున్న విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు.

ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు

- స్పెషల్ డ్రైవ్‌తో 71 కు చేరిన కేసుల నమోదు



నవతెలంగాణ-భువనగిరి

ఇసుక అక్రమరవాణాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమరవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో లిరెండో రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో 71కి చేరుకుంది.ఎల్బీనగర్ జోన్26 కేసులు, మల్కాజిగిరి జోన్ %-% 23 కేసులు, యాదాద్రి- భువనగిరి జోన్ 10 కేసులు, మహేశ్వరం జోన్ - 12 కేసులు నమోదయ్యాయి. నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షలా 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ , 8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్ మాట్లాడుతూ ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

స్థానికం సల్లబడ్డట్టేనా...?

- కులగణన సర్వే నిర్ణయంతో ఆలస్యం కానున్న ఎన్నికలు
- గ్రామాలలో చల్లబడ్డ ఎన్నికల వాతావరణం

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికలు జరుగుతాయట కదా.. నిజమేనా.. అయితే రిజర్వేషన్లు పాతయేనా.. సర్వే చేశారు కదా దాని ప్రకారం రిజర్వేషన్లు ఇస్తారా.. మా ఊరు ఏ రిజర్వేషన్ అవుతుంది.. పరిషత్ ఎన్నికలు ముందు నిర్వహిస్తారా.. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తారా.. అన్న ప్రశ్నలతో వేడెక్కిన గ్రామాలలో స్థానిక వాతావరణం ఒక్కసారిగా చల్లబడ్డట్లైంది.ఈనెల 16 నుండి 28 వరకు మూడు పద్ధతులలో కులగణన సర్వే చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో స్థానికఎన్నికలు ఆలస్యం కానున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపునకు మార్చిలో కేబినెట్ ఆమోదం పొందిన అనంతరం అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేయాల్సి ఉంటుంది.మార్చిలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీసీ బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినంత మాత్రాన రిజర్వేషన్లకు చట్టభద్ధత లభించదు.అందుకు పార్లమెంట్‌లో కూడా రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం ఆమోదం పొందాల్సి ఉంటుంది. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం అనేక సాంకేతిక సమస్యలతో ముడిపడి ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్లుగా కనిపిస్తోంది.

నకిరేకల్‌లో 26,858 మంది ఓటర్లు

నకిరేకల్ మండలంలో ఓటర్ల జాబితాపై అభ్యంతరాల కోసం ప్రదర్శన నిర్వహించారు.గురువారం రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈనెల 14న పీఓ,ఏపీఓలకు శిక్షణ, 15న తుదిఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు.నకిరేకల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు, 160 వార్డు స్థానాలు, 9 ఎంపీటీసీస్థానాలు ఉన్నాయి.మండల వ్యాప్తంగా 26, 858 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 13,280, మహిళలు 13,576, ఇతరులు ఇద్దరు ఉన్నారు.చందంపల్లిలో 1037, చందుపట్లలో 3098, గొల్లగూడెంలో 599, గోరింకల పల్లిలో 15 14, కడపర్తిలో 2335, మండలాపురంలో 1020, మంగళపల్లిలో 2177, మర్రూరులో 1663, మోదినిగూడెంలో 562, నడిగూడెంలో 479, నరసింహ పురంలో 432,నెల్లిబండలో 630, నోములలో 4046, ఓగోడులో 1949, పాలెంలో 1528, తాటికల్‌లో 2605, వల్లభాపురంలో 1184 మంది ఓటర్లు ఉన్నారు.



గత రిజర్వేషన్ల వివరాలు ఇవే

2015లో జరిగిన ఎన్నికలలో కడపర్తి జనరల్ మహిళ, చందంపల్లి ఎస్సీ మహిళ, తాటికల్ బీసీ మహిళ, నోముల బీసీ మహిళ, నెల్లిబండ ఎస్సీ మహిళా, చందుపట్ల ఎస్సీ జనరల్‌గా ఎన్నికలు నిర్వహించారు.అయితే 2019లో జరిగిన ఎన్నికలలో మండలాన్ని యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లు నిర్ణయించడం వల్ల 17 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేసి 10 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. 2019 ఎన్నికలలో 17 గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి నెల్లిబండ ఎస్సీ జనరల్, పాలెం ఎస్సీ మహిళ, గోరింకలపల్లి ఎస్సీ జనరల్, చందంపల్లి ఎస్సీ మహిళా, వల్లభాపురం బీసీ మహిళ, నడిగూడెం బీసీ జనరల్, మోదినిగూడెం బీసీ జనరల్, మర్రూర్ బీసీ జనరల్, ఓగోడు బీసీ మహిళ, మంగళపల్లి జనరల్, చందుపట్ల జనరల్ మహిళ, మండలాపురం జనరల్ మహిళ, కడపర్తి జనరల్, నోముల జనరల్ మహిళ, నరసింహపురం జనరల్, తాటికల్ జనరల్, గొల్లగూడెం జనరల్ మహిళగా ఎన్నికలు నిర్వహించారు.

ఎన్నికలు జరగని గ్రామపంచాయతీ గొల్లగూడెం

2018 ఆగస్టులో చందంపల్లి గ్రామపంచాయతీ నుండి గొల్లగూడెం గ్రామాన్ని విడదీసి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. కానీ అప్పటికే చందంపల్లి గ్రామపంచాయతీకి పాలకవర్గం ఉండడంతో 2019లో గొల్లగూడెం గ్రామపంచాయతీకి రిజర్వేషన్ నిర్ణయించినా ఎన్నికలు నిర్వహించలేదు. ఈసారి జరిగే స్థానికఎన్నికలలో గొల్లగూడెం గ్రామానికి ప్రథమపౌరుడిని ఎన్నుకుంటారు.